# జూన్ 2 రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్గొండ బ్యూరో, శుభోదయ డైనమిక్** జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీఐపీలకు ఆహ్వానాలు పంపడం, పరేడ్ గ్రౌండ్ సిద్ధం చేయడం, బందోబస్తు, విద్యుత్, శానిటేషన్, సీటింగ్, టీ-స్నాక్స్ ఏర్పాట్లను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. అలాగే వివిధ శాఖల అభివృద్ధిని ప్రతిబింబించే శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కోరారు.

# ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.7.91 లక్షల జరిమానా



**నల్గొండ బ్యూరో, శుభోదయ డైనమిక్** జిల్లాలో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 నిబంధనలు ఉల్లంఘించిన 20 ఆహార వ్యాపార సంస్థలపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ మొత్తం రూ.7.91 లక్షల జరిమానా విధించారు.రిటైల్ దుకాణాలు, హోటళ్లు, కిరాణా షాపులు, బేకరీలు, తయారీ యూనిట్లు, పాల సేకరణ కేంద్రాలకు సంబంధించిన కేసులను విచారించి ఈ చర్యలు తీసుకున్నారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని సహాయ ఆహార నియంత్రణ అధికారి వి. జ్యోతిర్మయి సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డిజిపి వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీసులకు దిశానిర్దేశం






**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** పోలీసు అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి సీవీ ఆనంద్ ఐపీఎస్ సూచించారు. శనివారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఎస్పీ కె. నరసింహ పాల్గొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, కేసుల దర్యాప్తు, బాధితులతో వ్యవహరించే తీరు వంటి అంశాలపై డిజిపి పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, కేసులను పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని, 100 కాల్స్‌కు తక్షణ స్పందన ఇవ్వాలని, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతే సీఐటీయూ లక్ష్యం: చిట్యాల రవిచంద్ర



**మోతే, శుభోదయ డైనమిక్** సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోతే మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనలో సీఐటీయూ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాల చెల్లింపులు చేపట్టాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ 1న ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవిలే నాగరాజు, ఉపాధ్యక్షుడు వట్టికూటి అవిలయ్య, స్కైలాబ్, దోసపాటి శ్రీను, గజ్జి లింగయ్య, కంపాటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ కె.నరసింహతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.గ్రామ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, రహదారుల లోపాలను గుర్తించి సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.పాఠశాలలు, దేవాలయాల పరిసరాల్లో మాదకద్రవ్యాలు, గుట్కా, పాన్ పరాగ్ విక్రయాలు జరగకుండా నిఘా పెట్టాలని ఆదేశించారు. గోల్డెన్ అవర్, డయల్ 100, 112, 108 సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాద బాధితులకు సత్వర సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయాలని, ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

స్నేహ మాక్ పార్లమెంట్‌లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** కిశోర బాలికలు అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల ముగింపులో భాగంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'స్నేహ' మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ కె. నరసింహ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.జిల్లాలోని 23 మండలాల నుంచి 212 మంది బాలికలు పాల్గొని ప్రజాస్వామ్యం, బాలికల విద్య, భద్రత, ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక వసతులపై చర్చించి తీర్మానాలు చేశారు. అనంతరం కలెక్టరేట్‌లోని వివిధ శాఖలను సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# వరి కొయ్యలు కాల్చొద్దు: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట బ్యూరో, శుభోదయ డైనమిక్** వరి పంట కోత అనంతరం పొలాల్లో వరి కొయ్యలను కాల్చవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. శనివారం సూర్యాపేట మండలం కాసారాబాద్ గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ కె. నరసింహతో కలిసి పాల్గొన్న ఆయన, వరి కొయ్యలు కాల్చడం వల్ల భూమి సారవంతం తగ్గడం, పర్యావరణ కాలుష్యం పెరగడం, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందని, ప్రమాదాలు జరిగితే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఏసీపీ ప్రసన్న కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా వాటర్ ట్యాంకులు





**శుభోదయ డైనమిక్ న్యూస్ మోతే మే 30** మోతే మండలం నరసింహపురం గ్రామంలో మిషన్ భగీరథ గత పది పదిహేను సంవత్సరాలుగా ప్రారంభమైంది అన్నారు గూడెం ప్లాంటు నుంచి మండలంలో కొన్ని గ్రామాలకు వాటర్ వస్తున్నాయి కానీ నరసింహపురం లో మిషన్ భగీరథ స్టార్ట్ అయిన దగ్గర నుండి రావుల వారి గుడి దగ్గర ట్యాంక్ ఉంది గత రెండు నెలల వరకు నడుస్తుండేది కానీ రెండు నెలల నుంచి దానికి నీళ్లు రాకుండా కరెక్షన్ కట్ చేశారు లైన్మెన్ ఉపేందర్ ను అడగగా ఏ ఈ రిక్వెస్ట్ చేయమన్నాడని గ్రామస్తులకు చెబుతున్నాడు గ్రామస్తులు ఎండాకాలంలో నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అయినా అధికారులు స్పందించడం లేదు మాకు నీళ్లు రావడంలేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు ఈ సమస్య గోప తండా నేరేడు వాయి కూడా జరుగుతుందని ప్రజల వాడుతున్నారు

## ఆదిత్య నిరుపేద కుటుంబానికి అండగా బ్రహ్మారెడ్డి...!

**శుభోదయ డైనమిక్ న్యూస్ మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం లలితండ గ్రామంలో సంభవించిన ఈదురు గాలులకు తాళ్లూరు వీర బ్రహ్మాచారి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ క్రమంలో ఇంట్లో ఉన్నటువంటి నిత్యవసర వస్తువులు అన్ని వివిధ వస్తువులు ఆగం అయిపోయాయి, ఈ తరుణంలోసోషల్ మీడియా ద్వారా స్పందించిన బ్రహ్మారెడ్డి శుక్రవారం 5 వేల రూపాయలు తన వంతు నిత్యవసర వస్తువులు కొనుక్కునుటకు సహాయం చేశారు, అంతేకాకుండా లాల్ తండా గ్రామంలో బ్రహ్మన్న యువసేన ద్వారా బాధిత కుటుంబాలకు సహాయం చేయుటకు ముందుంటుందని తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా అక్షరమాల ఉల్లాస్ పరీక్ష ద్వారా చదువు నేర్పిన వాలంటీర్లకు ఎమ్మార్వో చేతుల మీదుగా ప్రశంస పత్రం



**శుభోదయం డైనమిక్ న్యూస్ మోతే మే 30** మోతే మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రణాళికలు భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో ఉల్లాస్ పరీక్ష ద్వారా మహిళలకు చదువు నేర్పించిన వాలంటీర్లకు మోతే తహసిల్దార్ వెంకన్న చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఏ పి ఎం బి మంజుల. సి సి విజయలక్ష్మి. వివో ఏ లు కొమ్మ శ్రీలత. దోసపాటి మంగమ్మ. గురుజాల శ్రీలత. శాంత. నాగమణి. ఉపేందర్.తదితరులు పాల్గొన్నారు

# కంట మహేశ్వర స్వామి దర్శించుకున్న టిడిపి మండల అధ్యక్షులు



**శుభోదయం డైనమిక్ న్యూస్ మోతే మే 30** మోతే మండలం గ్రామంలో ఉర్లుగొండ గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోడే వాసు ఈ యొక్క కార్యక్రమంలో ఉర్లుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు మొక్క వీరబాబు. వీరండీ శ్రీనివాస్ చారి. గౌడ సంఘం పెద్ద గౌడ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

